



❖ రచన : యం. ఉదయభాను
❖ ఫోటోలు : రవీందర్ రెడ్డి

# లేపాక్షి బసవయ్య లేచి రావయ్యా!

శిల్ప కళలకు కాణాచి లేపాక్షి వీరభద్రేశ్వరాలయం. భారతదేశంలో 108 శైవ క్షేత్రాలలో ఇది ఒకటి.

ఇక్కడి వీరభద్రాలయం విజయనగర శిల్పకళ సొగసు సోయగాలకు ప్రసిద్ధి. ఈ దేవాలయాన్ని 16వ శతాబ్దంలో విరూపణ్ణ, వీరణ్ణలు నిర్మించారు. విరూపణ్ణ అచ్యుత దేవరాయల ఆస్థానంలో కోశాధికారి. ఈ ఆలయ నిర్మాణానికి రాజధనం దుర్వినియోగపరిచాడన్న అభియోగంతో అతనికి శిక్షగా కళ్ళు పెరికించాడట. ఈ ఆలయంలో విరూపణ్ణ విగ్రహాన్ని ఈనాటికీ మనం చూడొచ్చు.

ఈ ఆలయ ప్రాంగణంలో పెద్దరాతి కొండను తొలచి ఏడు తలల నాగలింగాన్ని అద్భుత శిల్పంగా మలిచారు. జీవకళతో ఉట్టిపడుతున్నట్టుగా ఉంటుంది.

ఇక లేపాక్షిని తలచుకోగానే మన మనసులో మెదిలేది లేపాక్షి బసవయ్యగా పిలవబడే లేపాక్షి నంది ఇక్కడి ప్రత్యేక ఆకర్షణ. ఏకశిలతో నిర్మించిన ఈ నంది భారతదేశంలో గల నందులన్నింటికన్నా చాలా పెద్దది. 20 అడుగుల పొడవు, 17 అడుగుల ఎత్తు కలిగి శిల్పశోభతో ప్రకాశిస్తూ దేశంలోగల నంది విగ్రహాలలో ప్రత్యేక స్థానాన్ని పొందింది. దీని మెడ చుట్టూ అందంగా అలంకరించిన గంటలు వివిధ ఆకారాల్లో ఉండి చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది. సజీవశిల్పంలా ఉండి లేచి నడచి వస్తుందా అన్న భ్రమ కలిగిస్తుంది. కోపంతో బుసలు కొడుతున్నట్లు ఉంటుంది. అందుకే ప్రముఖ కవి అడవి బాపిరాజు

*లేపాక్షి బసవయ్య లేచి రావయ్యా!*
*కైలాస శిఖరిలా కదలి రావయ్యా!*

అన్న గీతం ద్వారా ఈ లేపాక్షి బసవని విగ్రహానికి చరిత్ర ప్రసిద్ధి కలిగించారు.

లేపాక్షి ఆంధ్రదేశానికి కర్నాటక సరిహద్దులో మారుమూలగా ఉండటం వల్ల వెళ్ళడం కొంచెం శ్రమతో కూడుకున్న పని. కానీ చూసివచ్చాక ఆ శ్రమని ఇట్టే మర్చిపోగలం.
బెంగుళూరు నుంచి కారులో బయల్దేరి వెళ్ళడమే లేపాక్షి చేరడానికి ఉత్తమమైన మార్గం. సుమారు రెండు గంటల ప్రయాణం. అక్కడ వసతి ఏర్పాట్లు చెప్పుకోదగినంతగా ఏమీలేవు. కాబట్టి ఉదయం బయల్దేరి సాయంత్రానికి బెంగుళూరు తిరిగి వచ్చేట్లుగా కా



తెలుగునాడి







లేదా 115 కి[illegible]ర్ల దూరంలో గల అనంతపూర్ చేరుకొనేట్లుగాని [illegible] చేసుకుంటే ఉత్తమం.

అనంతపూర్ వెళ్ళేటట్లయితే అక్కడకు దగ్గరలోనే రెండు ఎకరాల విస్తీర్ణంలో విస్తరించుకున్న తిమ్మమ్మ మర్రిమాను ను కూడా చూడవచ్చు.

హైదరాబాద్‌లోని ఎ.పి. టూరిజం వారి ఫోన్ నెంబర్లు
**91-40-23453036, 23450165**



సీతాపహరణ సమయంలో రావణుడ్ని ఎదిరించి అతని శరాఘాతానికి రెక్కలు తెగి కింద పడిన జటాయువును చూసిన శ్రీరాముడు ప్రేమగా లే పక్షీ అని లేపినాడట. ఆనాటి నుండి ఈ ప్రదేశం లేపాక్షిగా ప్రసిద్ధి పొందిందని స్థానికులు చెప్పుకుంటూ ఉంటారు.

వీరభద్రాలయం పైకప్పు లోపలిభాగంలో వర్ణచిత్రాల శోభ అద్భుతమైంది. ఇది అజంతా చిత్రాలను గుర్తుకు తెస్తుంది. దురదృష్టవశాత్తు ఇప్పటికే కొన్ని చిత్రాలు పొగచూరిపోయాయి. ఈ ఆలయంలోనే ఓ స్థంభం నేల మీద నిరాధారంగా వ్రేలాడుతూ ఉంటుంది. ఈనాటికి దీని సందులో నుండి జేబురుమాలు దూర్చి చూడవచ్చు.

దేవాలయం పక్కనే అసంపూర్తిగా మిగిలిపోయిన రంగమండపం పూర్తయితే ఎంత బాగుండేదో కదా అన్పిస్తుంది.

చిత్రకళకు, శిల్పకళలకు కాణాచి అయిన ఈ లేపాక్షి క్షేత్రం ప్రతి ఒక్కరూ చూసి తీరవలసిందే. అనంతపూర్‌కు 115 కి.మీ., హిందూపూర్‌కు కేవలం 15 కి.మీ. దూరాన గల ఈ క్షేత్రానికి ఆర్.టి.సి బస్సులు రెగ్యులర్‌గా నడుస్తుంటాయి. హిందూపూర్‌కు రైలుమార్గం ద్వారా కూడా చేరవచ్చు.